మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :83 ఎడిటర్: గొడిశాల సోమయ్య మంగళవారం 20-08-2024 పేజీలు :4 వెల : 2రూ

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 93474 45050

## సీఎం రేవంత్ కు రాఖీ కట్టిన మంత్రి సీతక్క



నమస్తే హైదరాబాద్ : దేశ ప్రజలంతా రాఖీ వేడుకలు సంబరంగా జరుపుకుంటున్నారు. ఇటు తెలుగు రాష్ట్రాల్లోనూ అన్నా చెల్లెల్లు, అక్కా తమ్ముళ్లను ఒక్కటి చేస్తుంది రాఖీ బంధం. ఈ క్రమంలోనే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి సీతక్క రాఖీ కట్టారు. సీఎం రేవంత్ ఇంటికి వెళ్లిన సీతక్క రేవంత్ కు ఆయన మనవడికి రాఖీ కట్టి నోరు తీపి చేశారు. సీతక్కతో పాటు పలువురు ఎమ్మెల్యేలు పర్ణికారెడ్డి, రాగమయి, కార్పొరేషన్ ఛైర్మన్లు శోభారాణి,శారద, సుజాత రేవంత్ కు రాఖీ కట్టారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ రాఖీ కట్టారు.

## నేడు రాజ్యసభ అభ్యర్థిగా నామినేషన్ వేయనున్న సింఘ్వీ



నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్: ఏఐసీసీ అధికార ప్రతినిధి, ప్రముఖ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ ఈరోజు(సోమవారం) రాజ్యసభ అభ్యర్థిగా నామినేషన్ వేయనున్నారు. ఉదయం 11 గంటలకు తెలంగాణ అసెంబ్లీలో నామినేషన్ వేయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. సింఘ్వీ నాలుగు సెట్ల నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఒక్కొక్క సెట్‌కు పది మంది ఎమ్మెల్యేల సంతకాలు చేస్తారు. నామినేషన్ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరవుతారు. అభిషేక్ మను సింఘ్వీని రాజ్యసభ సభ్యుడిగా సీఎల్పీ తీర్మానం చేసిన విషయం తెలిసిందే. తెలంగాణ నుంచి రాజ్యసభ సభ్యుడిని కావడం గర్వంగా ఉందని సింఘ్వీ చెప్పారు. రాష్ట్రానికి రావాల్సిన హక్కుల విషయంలో రాజ్యసభతో పాటు కోర్టుల్లో తన వాదన బలంగా వినిపిస్తానని అభిషేక్ స్వింఘ్వీ తెలిపారు.

## దేశ క్రీడా రంగానికి తెలంగాణ కేంద్ర బిందువుగా ఉండాలి

### స్పోర్ట్స్ యూనివర్సిటీపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




నమస్తే హైదరాబాద్ : దేశ క్రీడా రంగానికి తెలంగాణ కేంద్ర బిందువుగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారు స్పష్టం చేశారు. ఫోర్త్ సిటిలో భాగంగా తలపెట్టిన యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీపై ఉన్నతాధికారులతో చర్చించారు. రకరకాల క్రీడలు, అకాడమీలు, పాఠశాలలు, క్రీడా శిక్షణా సంస్థలన్నింటినీ ఒకే గొడుకు కిందకు తేవడంతో పాటు అత్యంత ప్రతిష్టాత్మకంగా యూనివర్సిటీ రూపుదిద్దుకోవాలని ఆదేశించారు. దశాబ్దాల కిందటే ఆఫ్రో-ఏసియన్ గేమ్స్ కు ఆతిథ్యమిచ్చిన హైదరాబాద్ భవిష్యత్తులో ఒలింపిక్స్ క్రీడలకు వేదికగా నిలవాలని ముఖ్యమంత్రి అభిలషించారు. ఒలింపిక్స్ నిర్వహించడమే కాకుండా మన క్రీడాకారులు పతకాలను దక్కించుకునేలా వర్సిటీని తీర్చిదిద్దాలని చెప్పారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా నిపుణులైన శిక్షకులతో శిక్షణ ఇప్పించాలని ఆదేశించారు. మన దేశం నుంచి ఒలింపిక్స్‌లో రాణించే షూటింగ్, రెజ్లింగ్, బాక్సింగ్, అర్చరీ, జావెలిన్ త్రో, హాకీకి ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని, ఆ తర్వాత శిక్షణ ద్వారా పతకాలు సాధించే అవకాశాలు ఉన్న మిగతా క్రీడల్లో శిక్షణ ఇప్పించాలని సూచించారు. చిన్న తనంలోనే విద్యార్థుల్లో ఉన్న క్రీడా నైపుణ్యాలను ఉపాధ్యాయులు గుర్తించాలని ముఖ్యమంత్రి సూచించారు. అలాంటి విద్యార్థులందరికీ ఆయా క్రీడల్లో శిక్షణ ఇచ్చేలా ప్రతి లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో ఒక స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు చేయాలన్నారు. ఆ పాఠశాలల్లో విద్యా బోధనతో పాటు క్రీడలకు ఎక్కువ ప్రాధాన్యం ఉండేలా శిక్షణ ఇప్పించాలన్నారు. ఒలింపిక్స్‌లో పతకాలు సాధించిన దేశాలు, క్రీడాకారుల వివరాలను సేకరించి, క్రీడాకారులు శ్రమించిన తీరు, క్రీడల పట్ల ఆయా దేశాలు అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేసి సమగ్ర నివేదిక రూపొందించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. యంగ్ ఇండియాకు తెలంగాణ ఒక బ్రాండ్ గా మారాలని చెప్పారు. స్కిల్ యూనివర్సిటీకి యంగ్ ఇండియా పేరు పెట్టిన తరహాలోనే స్పోర్ట్స్ యూనివర్సిటీకి కూడా యంగ్ ఇండియా పేరును ఖరారు చేసిన విషయాన్ని వారు గుర్తుచేశారు.

## మేము వినగలుగుతున్నాం.

### మీరు ఉన్నందుకు థాంక్యూ సీఎం గారు



నమస్తే హైదరాబాద్ : ప్రజాప్రభుత్వ సహాయంతో శస్త్రచికిత్సలు చేయించుకుని వినికిడి లోపాల నుంచి కోలుకున్న పలువురు చిన్నారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి రాఖీలు కట్టి ప్రేమాభిమానాలు చాటుకున్నారు. ఇటీవల విజయవంతంగా సర్జరీలు చేయించుకున్న చిన్నారుల్లో కొందరు తమ కుటుంబాలతో కలిసి సోమవారం సచివాలయానికి వచ్చి ముఖ్యమంత్రితో రాఖీ సంబురాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, ఈ రాష్ట్రంలో పిల్లలు ఎవరైనా ఖరీదైన వైద్యం అందక మూగ, చెవిటి వారుగా మిగిలిపోవద్దని చెప్పారు. అలాంటి వారికి ఎంత ఖర్చయినా సరే వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. ఉచితంగా శస్త్రచికిత్సలు చేయించినందుకు పిల్లల కుటుంబీకులు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఠి ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆనంద్ ఆచార్య గారు, వైద్యురాలు డాక్టర్ డీకే వీణ గారు పాల్గొన్నారు. పుట్టుకతో వినికిడి సమస్యలున్న పిల్లలకు ఐదేండ్ల వయసులోపు చికిత్స అందిస్తే కోలుకునే అవకాశాలు ఎక్కువ. రేవంత్ రెడ్డి గారు సీఎంగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత అలాంటి చిన్నారుల వైద్యానికి అవసరమైన సహాయాన్ని వేగంగా అందిస్తున్నారు. హైదరాబాద్ కోఠిలోని ఈఎన్‌టీ ఆసుపత్రిలో కోక్లియర్ ఇంప్లాంట్ సర్జరీలు ఇటీవల పెద్ద సంఖ్యలో జరుగుతున్నాయి. ఎల్‌వోసీ, సీఎంఆర్‌ఎఫ్ ద్వారా చిన్నారులకు ఉచితంగా సర్జరీలు చేయడం, ఖరీదైన వినికిడి యంత్రాలు అందించడమే కాకుండా ఏడాది పాటు కూడా అందిస్తున్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో మూడు రోజులు భారీ వర్షాలు..



నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల్లో ఉపరితల ఆవర్తనం ద్రోణి ప్రభావంతో రానున్న మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించింది. ఉత్తర కర్ణాటకను ఆనుకుని ఉన్న తెలంగాణలో ఆవర్తనం విస్తరించి ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. దీని ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. దీంతో ఐఎండీ రైన్ అలర్ట్ జారీ చేసింది. భారీ వర్షాలకు తోడుగా గంటకు 30 నుంచి 40 కి.మీ. వేగంతో బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉందన్నారు. ఉరుములు, మెరుపులతోపాటు పిడుగులు పడే అవకాశం ఉందని, ప్రజలు జాగ్రతగా ఉండాలని ఐఎండీ సూచించింది. పొలం పనులకు వెళ్లేవారు అప్రమత్తంగా ఉండాలని చెట్లకింద. బహిరంగ ప్రదేశాల్లో ఉండకూడదని ఐఎండీ పేర్కొంది. తెలంగాణలో వర్షాలు దంచికొడుతున్నాయి. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. రాబోయే 3 రోజుల పాటు తెలంగాణలో వర్షాలు కురుస్తాయని ఐఎండీ తెలిపింది. ఈ క్రమంలో పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఆదివారం 25 జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. గంటకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించింది. ఉ

2లో

## రైతు రుణమాఫీ కాని వారందరికీ త్వరలోనే చేస్తాం..



నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్: దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో రైతు రుణమాఫీ చేసినట్లు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన రుణమాఫీ దేశ చరిత్రలో ఎప్పుడూ జరగలేదని మంత్రి పేర్కొన్నారు. రైతులను ఏనాడూ పట్టించుకోని బీఆర్ఎస్, బీజేపీ నేతలు పథకం అమలుపై తప్పుడు ప్రచారాలు చేస్తూ వారిని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారంటూ ఆగ్రహించారు. ఈ సందర్భంగా ఆయన హైదరాబాద్ జలసౌధలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్నారు.

## నూతన రెవెన్యూ చట్టం-2024 తీసుకువస్తున్నాం..



నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్: గత బీఆర్ఎస్ ప్రభుత్వం కుట్రపూరితంగా రాత్రికి రాత్రే తెచ్చిన ధరణి పోర్టల్ వల్ల తెలంగాణ ప్రజలు అనుభవిస్తున్న కష్టాలు, బాధలకు త్వరలోనే చరమగీతం పాడబోతున్నామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రైతులకు భూమి చిక్కులు లేకుండా చేసే ఆదర్శవంతమైన నూతన రెవెన్యూ చట్టం-2024 తీసుకువస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఇందిరమ్మ రాజ్యంలో రైతు సుభిక్షంగా ఉండాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆయన చెప్పారు. నూతన రెవెన్యూ చట్టం ముసాయిదాపై సోమవారం రోజున టూరిజం

2లో

## రుణమాఫీ కాలేదన్న రైతులను అరెస్టులు చేస్తారా..?



నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్ : ప్రజా పాలన అని ప్రచారం చేసుకుంటూ అప్రజాస్వామిక విధానాలను కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరించడం సిగ్గుచేటు అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రుణమాఫీ కాలేదని ఆదిలాబాద్ జిల్లా తలమడుగులో నిరసన తెలియజేస్తున్న రైతులను అరెస్టులు చేయడం హేయమైన చర్య అని మండిపడ్డారు. పోలీసు యాక్ట్ (30 %ూషి%) పేరు చెప్పి, జిల్లాలో నిరసనలు, ఆందోళనలు చేయొద్దని పోలీసులు హుకుం జారీ చేయడం రైతుల హక్కులను కాలరాయడమే అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా శాంతియుతంగా నిరసన తెలియచేస్తున్న రైతులను ముందస్తుగా అదుపులోకి తీసుకుంటున్నారు. అరెస్టులు చేస్తున్నారు. ప్రభుత్వ అప్రజాస్వామిక వైఖరిని బీఆర్ఎస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాం. రైతులు రుణమాఫీ కాకపోవడంతో కలెక్టరేట్లు, వ్యవసాయ కార్యాలయం, బ్యాంకుల చుట్టూ తిరిగి విసిగి వేసారి పోతున్నారు. ఏం చేయాలో తెలియక చివరకు రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నారు. అన్ని జిల్లాల్లోనూ ఇదే పరిస్థితి కనిపిస్తున్నది.

# తెలుగు రాష్ట్రాల్లో మూడు రోజులు భారీ వర్షాలు..

రుములు, మెరుపులతో కూడిన వర్షం పడే అవకాశం ఉందని వెల్లడించింది. ఆదిలాబాద్, మంచిర్యాల, సిరిసిల్ల, కరీంనగర్, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేశారు. సిద్దిపేట, యాదాద్రి, రంగారెడ్డి, హైదరాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని ఐఎండీ వెల్లడించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

# నూతన రెవెన్యూ చట్టం-2024 తీసుకువస్తున్నాం..

ప్లాజాలో తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్(ట్రెసా) ఏర్పాటు చేసిన చర్చావేదిక కార్యక్రమానికి మంత్రి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

## సహోదరత్వానికి ప్రతీక.. రాఖీ పౌర్ణమి..

– మాజీ మేయర్, జక్క వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు.



మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): రక్షాబంధన్ సహోదరత్వానికి ప్రతీకగా నిలుస్తోందని జక్క వెంకట్ రెడ్డి అన్నారు. రాఖీపండుగ వేడుకలు వారి నివాసంలో జక్క దేవేందర్ రెడ్డి దంపతులు, జక్క రోషిరెడ్డి దంపతులు మరియు కుటుంభసభ్యుతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి కో ఆప్షన్ సభ్యులు నజియా జావీద్ ఖాన్ రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ఔ%ఆడబిడ్డలు తమ అన్నాదమ్ముల్లకు అనురాగంతో చేతికి రక్షా బంధనాన్ని కట్టడం గొప్ప సందర్భమని తెలిపారు. దేశవ్యాప్తంగా కుల, మతాలకు అతీతంగా జరుపుకునే రక్షా బంధన్ పండుగ సహోదరత్వానికి ప్రతీక' అని పేర్కొన్నారు.

# మన ఇంటి ఆడబిడ్డతో పాటు, ప్రతి ఇంటి ఆడబిడ్డను గౌరవిద్దాం.



కూకట్పల్లి (నమస్తే హైదరాబాద్) : సోదర సోదరీమణులు ప్రేమకు ప్రతిరూపంగా జరుపుకునే అపురూపమైన వేడుక రాఖీ పండుగ – పీసీసీ సభ్యులు డా. సత్యం శ్రీరంగం." ఈ రోజు రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మహిళా సోదరీమణులందరు టీపీసీసీ అధికార ప్రతినిధి, పీసీసీ సభ్యులు డా. సత్యం శ్రీరంగం నివాసంలో కలిసి రాఖీలు కట్టి, స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్బంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కులం, మతం అని తారతమ్యం లేకుండా అన్నాచెల్లెళ్లకు ప్రతీకగా రాఖీ పండుగ నిలుస్తుందని, రక్త సంబంధం ఉన్న లేకున్నా అన్నా చెల్లెళ్లు, అక్క తమ్ముళ్ల మధ్య అనుబంధాన్ని, అనురాగాన్ని పంచే పండుగ, ఎల్లలు ఎరుగని అనురాగం, ఆప్యాయతలు, వాత్సల్యం కలకలం ఉండాలని సోదరుడి రక్త సంబంధాన్ని రక్షా బంధనంతో ముడి వేసి కోరుకుంటుంది సోదరి అని తెలిపారు. ఒక అన్నగా ఒక తమ్ముడిగా మీకు ఎల్లపుడు అండగా ఉంటా.. సోదరీ సోదరీమణులందరికీ రాఖీ పౌర్ణమి సందర్భంగా రాఖీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పుష్పా రెడ్డి, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు దుర్గారాణి, మేడ్చెల్ మల్కాజ్ గిరి జిల్లా మహిళా అధ్యక్షురాలు రాజనోల లక్ష్మి, మేడ్చెల్ జిల్లా మహిళా వైస్ ప్రెసిడెంట్ జ్యోతి, మేడ్చల్ జిల్లా మహిళా జనరల్ సెక్రటరీ రఫియా బేగం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు స్వరూప గౌడ్, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు సంధ్య, డివిజన్ మహిళా అధ్యక్షురాలు మారుతీ, రేణుక, జోజోమ్మ, భారతమ్మ, రాధా, విజయ లక్ష్మి, క్రిష్ణ వేణి, జ్యోతి, పొన్నం రజిత, ఎం. వరలక్ష్మి, జ్యోతి, సంధ్య, అరుణ, లక్ష్మి అరవింద, జయమ్మ, సుందరి, స్వప్న, సుకన్య, పుష్పలత, విక్టోరియా పెద్ద ఎత్తున మహిళా సోదరీమణులు పాల్గొన్నారు.

# కులమతాలకు అతీతంగా రాఖీ పౌర్ణమి

మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): రాఖీ పౌర్ణమి సందర్భంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి నివాసంలో కో ఆప్షన్ సభ్యులు నజియాజావీద్ ఖాన్ కుల మతాలకతీతంగా జక్కా వెంకట్ రెడ్డికి రాఖీ కట్టి అన్నా చెల్లెలు బంధం గొప్పదని చాటి చెప్పారు. వారికి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ఔ%ఆడబిడ్డలు తమ అన్నాదమ్ముల్లకు అనురాగంతో చేతికి రక్షా బంధనాన్ని కట్టడం గొప్ప సందర్భమని తెలిపారు. దేశవ్యాప్తంగా కుల, మతాలకు అతీతంగా జరుపుకునే రక్షా బంధన్ పండుగ సహోదరత్వానికి ప్రతీక' అని పేర్కొన్నారు.



## రక్తంతో మంత్రి కొండా సురేఖ పై అభిమానం ప్రదర్శించిన 'కొండా' వీరాభిమాని, కాంగ్రెస్ కార్యకర్త నదీమ్




నమస్తే హైదరాబాద్ హనుమకొండ ప్రతినిధి అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు, వరంగల్ తూర్పు ఎమ్మెల్యే కొండా సురేఖ జన్మదినోత్సవం సందర్భంగా భూపాలపల్లి వాసి, కాంగ్రెస్ కార్యకర్త నదీమ్ తన రక్తంతో మంత్రి సురేఖ బొమ్మ గీయించి అవధులు లేని తన అభిమానాన్ని చాటాడు. వరంగల్ తూర్పు నియోజకవర్గ ప్రజల సంక్షేమం, అభ్యున్నతికి అహరహం శ్రమిస్తున్న మంత్రి సురేఖ నిండు నూరేళ్లు వర్థిల్లాలని, వారి దిశానిర్దేశంలో కాంగ్రెస్ బలోపేతానికి అంకితభావంతో పని చేస్తానని ఈ సందర్భంగా నదీమ్ ప్రకటించాడు

## రాఖీ సందర్భంగా సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపిన చైర్పర్సన్ శ్రీమతి ముల్లి పావని జంగయ్య యాదవ్..



ఘట్కేసర్ ఆగస్టు 19 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్, చైర్పర్సన్ మురళి పవని జంగయ్య యాదవ్ రక్షా బంధన్ సందర్భంగా వారి సోదరులకు రాఖీ, ఆశీర్వాదం తీసుకున్నారు మరియు ముల్లి జంగయ్య యాదవ్ తన చెల్లెళ్లతో రాఖీ కట్టించుకొని ఆశీర్వదించారు.. ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ అన్నాచెల్లెల్ల అనుబంధానికి రక్షాబంధన్ ప్రతీకగా నిలుస్తుందని అని అన్నారు.. ఘట్కేసర్ మున్సిపల్ ప్రజలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్.

## దక్షిణ మధ్య రైల్వే జనరల్ మెనేజర్ తో ఎంపీ డా. కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి భేట



నమస్తే హైదరాబాద్ హనుమకొండ ప్రతినిధి దక్షిణ మధ్య రైల్వే జనరల్ మెనేజర్ అరుణ్ కుమార్ జైన్ ను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి సమావేశం అయ్యారు. వరంగల్ పార్లమెంట్ పరిధిలో పెండింగ్ లో ఉన్న రైల్వే ప్రాజెక్టులను పూర్తి చేయాలని జీఎంకు వినతి పత్రం అందజేశారు. వరంగల్ పార్లమెంట్ పరిధిలోని అనేక రైల్వే పనులు పెండింగ్ లో ఉన్నాయని వాటిని సత్వరమే పూర్తి చేయాలని వారు కోరారు.కాజీపేట మరియు వరంగల్ స్టేషన్లు రెండూ భారతీయ రైల్వేలో చాలా ముఖ్యమైన స్టేషన్లు, అవి రైల్వేలోని ఉత్తర మరియు దక్షిణ భారతదేశ భాగాలను కలిపే బహుళ దిశల రైలు ట్రాఫిక్‌తో వ్యవహరిస్తాయని వారు పేర్కొన్నారు. ప్రధానంగ కాజీపేట స్టేషన్ అభివృద్ధిలో భాగంగా అదనపు ప్లాట్‌ఫారమ్‌లు ఏర్పాటు చేయాలని కోరారు. వరంగల్ మరియు కాజీపేట రైల్వే స్టేషన్లలో ప్రజల రాకపోకల దృష్ట్యా ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు మరియు ఎస్కలేటర్లతో కూడిన మరో రెండు ప్లాట్‌ఫారమ్‌లను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసారు. కాజీపేట టౌన్ స్టేషన్‌ను పూర్తి స్థాయి స్టాపింగ్ స్టేషన్‌గా మార్చేందుకు కృషి చేయాలని అభ్యర్థించారు. స్టేషన్ ఘన్‌పూర్ రెవెన్యూ డివిజనల్ హెడ్‌క్వార్టర్స్‌లో అనేక డివిజన్ స్థాయి ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయని ఇక్కడ నుండి అధిక సంఖ్యలో అధికారులు హైదరాబాద్ మరియు విజయవాడలకు వెళతారు. ఈ రైల్వే స్టేషన్ చుట్టూ దాదాపు 60 గ్రామాలు ఉన్నాయని, ప్రజలు మరియు ముఖ్యంగా వ్యాపారవేత్తలు హైదరాబాద్ మరియు తిరుపతికి తరచుగా ప్రయాణిస్తుంటారు. దీనిని పరిశీలించి, పద్మావతి ఎక్స్‌ప్రెస్‌ను స్టేషన్‌ఘన్‌పూర్‌లో రెగ్యులర్‌గా ఆగేవిధంగా చూడాలని కోరారు.నష్కల్ నుండి హాసన్ పర్తి, మరియు నష్కల్ నుండి చింతలపల్లి వరకు రెండు మార్గాల్లో రైల్వే బైపాస్ లైన్ లను నిర్మించడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయో ప్రమాదం ఉందని, మరోవైపు వరంగల్ పట్టణ ప్రాంతం గుండా వెళ్లే రైల్వే బైపాస్ మార్గం వలన పట్టణాభివృద్ధికి అడ్డంకిగా మారే ప్రమాదం ఉందని జీఎం గారికి దృష్టికి తీసుకువెళ్లి, దీనికి ప్రత్యామ్నాయంగా అలైన్ మెంట్ లో మార్పుచేసి మరో మార్గములో రైల్వేలైన్ ను ఏర్పాటు చేయాలని కోరారు. దక్షిణ మధ్య రైల్వేలో మరో డివిజన్ ఉండేలా కాజీపేట డివిజన్‌ను ఏర్పాటు చేయడంలో అన్ని సమర్ధన మరియు ప్రయోజనం ఉందని, ఈ అంశాన్ని పరిశీలించి కాజీపేటలో కొత్త రైల్వే డివిజన్ ఏర్పాటు చెయాలని కోరారు. వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి ధన్యవాదాలు తెలియజేశారు.

## యాదాద్రి పార్కులో వన మహోత్సవం కార్యక్రమంలో మొక్కలు నాటిన బోయపల్లి కొండల్ రెడ్డి



ఘట్కేసర్ ఆగస్టు 19 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, సపోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ యాదాద్రి పార్కు లో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి. ఈ కార్యక్రమంలో చైర్మన్ కొండల్ రెడ్డి మాట్లాడుతూ గత వారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ రాధిక గుప్తా పర్యటన లో భాగంగా వారు నలుగు లైన్ల మొక్కలు నాటాలని సూచించారు, వారి సూచన మేరకు టెకోమో, కార్టూన్స్,మిని ఒక్సీర, షోప్లాంట్స్ అనే నాలుగు రకాల మొక్కలను పెడుతున్నామని తెలిపారు .ఈ కార్యక్రమంలో సూపర్ వైజార్ శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేవరుప్పుల చౌరస్తాలో వినియోగదారుల రాఖీల సందడి



దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండలం కేంద్రంలోని రక్షా బంధన్ సందర్భంగా సోమవారం ప్రధాన చౌరస్తాలో రంగురంగుల భిన్నమైన రాఖీలతో వినియోగదారులను ఆకట్టుకున్నాయి. తమ ప్రియమైన సోదరుల కోసం రాఖీలు కొనేందుకు మహిళలంతా దుకాణాలకు వరుస కట్టారు. ప్రేమను పంచి బంధాన్ని పెంచుకోవడానికి రక్ష బంధన్ కోసం మహిళలు రక్షాబంధన్ కు మాత్రం తమ సోదరులకు రాఖి కట్టేందుకు వారికి ఆశీర్వచనాలు ఇచ్చి వారిచే చిరు కానుకలు పొందేందుకు ఎంత ఉత్సాహంగా సుదూర ప్రాంతాల నుంచి తరలి వస్తున్నారు. సోదరుల మణికట్టుకు కట్టే రాఖి ద్వారా తోబుట్టువులతో తమ బంధం పదిలంగా ఉండాలని కోరుకుంటారు. జన్మజన్మలకు అక్క తమ్ముడు చెల్లె అన్నయ్య బంధాలను విడదీయని బంధం అంటారు.

# రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు ..కలెక్టర్



(నమస్తే హైద్రాబాద్ తిరుమలగిరి, సూర్యాపేట)సూర్యాపేట జిల్లాలోని రైతులను ఇబ్బందులకు గురిచెస్తున్న ఇద్దరు తహసీల్దార్ కార్యాలయ ఉద్యోగులను సస్పెన్షన్ చేస్తూ జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. కోదాడ తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సాయిరాం, రెవెన్యూ ఇన్స్పెక్టర్ పి. సుజిత్ పై రైతుల నుండి పలు ఆరోపణలు రావడంతో స్పందించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కోదాడ ఆర్డీవో ను విచారణకు ఆదేశించారు. విచారణలో వాస్తవాలు నిజమేనని తేలడంతో కోదాడ తహశీల్దార్ సాయి రాంను బదిలీ చేశారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ సుజిత్ ను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. అదే విదంగా సూర్యాపేట కలెక్టరేట్ కార్యాలయంలో పరిపాలన విభాగంలో డిప్యుటేషన్ పై పని చేస్తున్న నాగారం తహశీల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ షఫీ ఉద్యోగుల నుండి పలు ఆరోపణలు రావడంతో విచారణ చేపట్టిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ విచారణలో వాస్తవాలు రుజువు కావడంతో సదరు ఉద్యోగిని సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు

# అక్కాచెల్లెళ్లకు కొండంత భరోసా నే రాఖీ పౌర్ణమి ..

## మేయర్ తోటకూర అజయ్ యాదవ్



బోడుప్పల్ (నమస్తే హైదరాబాద్ ): రాఖీ పౌర్ణమి సందర్భంగా బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ నివాసంలో రాకీ పౌర్ణమి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు మేయర్ తోటకూర అజయ్ యాదవ్ సోదరి డాక్టర్ సరితా యాదవ్ సోదరులకు రాకీ కట్టి ఆశీర్వదించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ అక్క తమ్ముళ్ళ అనుబంధానికి రాకీ పండుగ నిదర్శనమని అన్నారు. అన్నగా,తమ్ముడిగా అక్కచెల్లెళ్ళకు కొండంత భరోసానిచ్చే విధంగా రాకీ పౌర్ణమి నిలుస్తుందని అన్నారు. ఈ వేడుకలలో మేయర్ దంపతులతో పాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్ కొండల్ రెడ్డి ఇంట్లో ఘనంగా రాఖీ పండుగ



పోచారం ఆగస్టు 19 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడలో బోయపల్లి కొండల్ రెడ్డి కూతురు జీవిక తన అన్నలైన ప్రణత్ రెడ్డి, వర్షిత్, మన్విక్, ప్రన్విక్ లకు రాఖీ కట్టి శుభాకంక్షలు తెలిపారు. పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి మాట్లాడుతూ పోచారం మున్సిపల్ ప్రజలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు.

# అక్కాచెల్లెళ్ల అన్నదమ్ముల అనురాగానికి ప్రతీక రాఖీ పౌర్ణమి

## మాజీ మంత్రి చామకూరు మల్లారెడ్డి



మేడ్చల్ జిల్లా,మేడిపల్లి (నమస్తే హైదరాబాద్) : రాఖీ పౌర్ణమి సందర్భంగా మాజీ మంత్రి మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి బోయినపల్లి క్యాంపు కార్యాలయంలొ తమ సోదరిమనులతో రాఖీ పండుగ ఘనంగా జరుపుకోవడం జరిగింది సోదరి మణులు నాగమణి, కళావతి, ప్రమీల వారికి రాఖీలు కట్టారు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ ఆడబిడ్డలు తమ అన్నదమ్ములకు అనురాగంతో చేతికి రక్షాబంధన్ కట్టడం గొప్ప సందర్భం అని తెలిపారు సోదరీమణులందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు.

# బదిలీపై వెళ్లిన అసిస్టెంట్ ప్రొఫెసర్లకు సన్మానం





నమస్తే హైదరాబాద్ : మంచిర్యాల్ జిల్లా బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేసి ఇటీవలి సాధారణ బదిలీలలో వేరే చోటికి వెళ్లిన ఇద్దరు మహిళా అసిస్టెంట్ ప్రొఫెసర్లు పి.శ్రీలత,జే.వి.ఆర్. అర్చనలను సోమవారం కళాశాలలో ఘనంగా సన్మానించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయా అసిస్టెంట్ ప్రొఫెసర్లు కళాశాలకు అందించిన సేవలను కొనియాడారు.వారు బదిలీపై వెళ్లిన చోట కూడా బాగుండాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ ఆకాంక్షించారు.ప్రభుత్వ ఉద్యోగంలో బదిలీ అన్నది సాధారణమని,ఎక్కడికి వెళ్లినా మన బాధ్యతలను మనం నిర్వర్తిస్తుంటామని పేర్కొన్నారు.ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న మనం విద్యార్థుల అభ్యున్నతే ధ్యేయంగా ముందుకు సాగుదాం అని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారిని శాలువాలు పూల బొకేలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్, సీనియర్ అధ్యాపకులు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రారంభం



నమస్తే హైదరాబాద్ : మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతానని ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి చెప్పారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని సతీసమేతంగా ప్రారంభించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం వెచ్చించిన నిధుల వివరాలను వెల్లడించారు. ఇప్పటివరకు 920 మందికి కళ్యాణ లక్ష్మి పథకం కింద రూ 9 కోట్ల 26 లక్షలు, 2004 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ 65 లక్షల 61 వేల చెక్కులను అందించినట్లు చెప్పారు.ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద 194 పనులకు గాను రూ 8 కోట్ల నిధులను ఖర్చు చేశామన్నారు. ప్రత్యేక అభివృద్ధి పథకం కింద రూ 1.5 కోట్లతో త్రాగునీటి పథకానికి, రూ రెండు కోట్లతో పాఠశాలల అభివృద్ధిని చేపట్టామన్నారు. రూ 7 కోట్ల 40 లక్షల నిధులను అమ్మ ఆదర్శ పాఠశాలలకు వినియోగించామన్నారు. డిఎంఎఫ్టి పథకం కింద రూ 9 కోట్ల నిధులను బీటీ, సీసీ రోడ్ల నిర్మాణానికి ఖర్చు చేశామని చెప్పారు. రూ 23 కోట్ల 30 లక్షల నిధులతో బెల్లంపల్లి మున్సిపాలిటీలో అభివృద్ధి పనులను చేపట్టమన్నారు. ఇప్పటివరకు రూ 100 కోట్ల నిధులను బెల్లంపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి పథకాలకు ఖర్చు పెట్టడం జరిగిందని వెల్లడించారు.ఎల్లంపల్లి నుండి బెల్లంపల్లి కి రక్షిత త్రాగునీరు అందించేందుకు రూ 430 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు చెప్పారు. బెల్లంపల్లి ప్రాంతంలో ఇంజనీరింగ్ కళాశాలతో పాటు,నెన్నల ,తాండూర్ మండలాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుకు నిధులను మంజూరు చేపిస్తానన్నారు. త్వరలోనే బెల్లంపల్లికి బస్సు డిపో వచ్చేలా కృషి చేస్తానన్నారు.డంపు యార్డు కోసం స్థలాన్ని ఎంపిక చేయడం జరిగిందని, ప్రభుత్వ పాఠశాలలో ప్రహరీ గోడల నిర్మాణం, మరుగుదొడ్ల నిర్మాణానికి రూ 30 కోట్ల అంచనా నిధులతో ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపినట్లు చెప్పారు. రూ 2 కోట్ల సి ఎస్ ఆర్,రూ 5 కోట్లతో ఎస్టీఎ ఫ్ నిధుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపినట్లు చెప్పారు.శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి దేవాలయానికి శాశ్వత రహదారి సౌకర్యాన్ని ఆరు నెలల్లోగా కల్పిస్తానని హామీ ఇచ్చారు. సింగరేణి యాజమాన్యంతో చర్చించి బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రిని పరిరక్షించేందుకు పాటుపడతారని తెలిపారు. బెల్లంపల్లి 100 పడకల ప్రభుత్వ వైద్యులతో పాటు సిబ్బందిని నియమించేలా చర్యలు తీసుకుంటానని చెప్పారు.

# చెన్నంపల్లిలో పెరిగిన జ్వరాలు ఇంటి ఇంటికీ వైద్య అధికారులు.



నమస్తే హైదరాబాద్ : చెన్నంపల్లిలో పెరిగిన జ్వరపీడితుల దృష్ట్యా... తక్షణగా లింగాల పి హెచ్ సి ఆధ్వర్యం లో స్పేస్ స్ప్రే మరియు ఇతర యాంటీ లార్వా ఆపరేషన్లు చెయ్యడం జరిగుండి, పరిసరాలు చక్కగా ఉంచుకోవాలి,నీరు నిలవ వుండ రాదు, నీరు నీ కాచుకొని తాగాలి. చేతులు శుభ్రం గా కడుకోవాలి ఈ సీజన్ లో వచ్చే వ్యాధులు గురించి తగు జాగ్రత్త లు చూచుంచడం జరిగింది పాల్గొనేవారు . ఏ ఎన్ ఎం యధాభాయ్, రేణుకా దేవి ,ఆశా, జ్యోతి ,ప్రమీల. తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాల ప్రజలందరికీ రాయల్ పోస్ట్ దినపత్రిక రక్షాబంధన్ శుభాకాంక్షలు.



**నమస్తే హైదరాబాద్ :** యేన బద్దో బలీ రాజా ధానవేస్త్ర మహాబలం! తేనత్వామభిబద్నామి రక్షే! మాచల! మాచల!! నీవు నాకు రక్ష, నేను నీకు రక్ష, మన మీ సమాజానికి రక్ష, ఈ సమాజము, ధర్మము మనకు రక్ష.
సోదరీ సోదరుల అనుబంధానికి ప్రతీక ఈ రక్షాబంధన్ తెలుగు రాష్ట్రాల ప్రజలందరికీ రాయల్ పోస్ట్ యాజమాన్యం, ప్రతినిధుల బృందం రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ.. రంగారెడ్డి జిల్లా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ కు రాఖీ కట్టిన బ్రహ్మకుమారి సమాజ్ సోదరీమణులు.



ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డికి రాఖీ కట్టిన వారి సోదరీమణులు



రాఖీ పౌర్ణమి సందర్భంగా మాజీ ఎంపీపీ క్యాంపు కార్యాలయంలో అబ్దుల్లాపూర్ మెట్ మండల మాజీ కో-ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ గౌస్ పాషా మరియు మహ్మద్ జకీరుద్దీన్ లకు రాఖీ కట్టిన మాజీ ఎంపీపీ బుర్ర రేఖ మహేందర్ గౌడ్.


## రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య గారికి రాఖీ కట్టిన మహిళా కాంగ్రెస్ నాయకులు





**నమస్తే హైదరాబాద్ :** రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని ఈరోజు ఆలేరు పట్టణంలోని ఒకటవ వార్డులో గల సంతోషిమాత గుడికి రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య గారు కుటుంబ సమేతంగా వచ్చి పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది. గుడి పూజారి వేదాటి రామన్న శర్మ గారు ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు కుంకుమార్చన మరియు పూజా కార్యక్రమాలు చేసి సంతోషిమాత అమ్మవారి కృప మీ మీద ఎప్పుడూ ఉండాలని దీవించడం జరిగినది. అలాగే మహిళా కాంగ్రెస్ నాయకులు రాఖీ పండుగ సందర్భంగా ఐలన్న గారికి రాఖీలు కట్టడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలేరు ఒకటో వార్డు కౌన్సిలర్ చింతల ఫణి సునిత శ్రీనివాసరెడ్డి. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎం.ఏ.ఎజాజ్. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే వెంకటేశ్వరరాజు. జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ. అనిత. లక్ష్మి. నిర్మల. వెంకటస్వామి. కూళ్ల నరసింహులు. ఊట్కూరి సురేష్ గౌడ్. మల్లెల శ్రీకాంత్. సతీష్. అనిల్. భాస్కర్. జాంగిర్. ఆంజనేయులు. నరేందర్. ఎండి బాబా. మొదలగు వారు పాల్గొన్నారు.

## అనాధ వృద్ధశ్రమం లో ఘనంగా రాఖీ పండుగ సంబురాలు జరిపిన యువకులు



**నమస్తే హైదరాబాద్ :** భువనగిరి మున్సిపాలిటీ లోని రాయగిరి శివారులో వున్న సహృదయ అనాధ వృద్ధశ్రమం లో రాఖి పౌర్ణమి సందర్బంగా గ్రామానికి చెందిన యువకులు అనాధ వృద్ధశ్రమం లో వృద్ధులకి కుటుంబాలు దూరమైన మేము వున్నాం అని పండుగ వాతావరనని చేసిన యువజన నాయకులు భాను బొజ్జ బొజ్జ శివా ఏర్పుల మహేష్ నిల కార్తీక్ మేకల ఆనంద్ కొత్త ప్రశాంత్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు వున్నా దంట్లో ఎదుటి వ్యక్తులకి సంతోషాన్ని నింపడమే అసలైన జీవితం ఆనందం

## పాత జ్ఞాపకాలకు సజీవ సాక్ష్యం ఫోటోగ్రఫీ-ఎమ్మెల్యే వినోద్







**నమస్తే హైదరాబాద్ :** మంచిర్యాల్ జిల్లా బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి కేక్ కట్ చేసి 185 వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ పాత జ్ఞాపకాలకు సజీవ సాక్షం ఫోటోగ్రఫీ అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి,కాంగ్రెస్ పార్టీ నాయకులు దళితరత్న కుంభాల రాజేష్,బెల్లంపల్లి ఫోటో %ు% వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆకుల వేణు,జిల్లా కార్యదర్శి శివాని శంకర్,పట్టణ గౌరవ సలహాదాలు పట్నం చక్రధర్,పట్టణ కోశాధికారి మడుపు విక్రమ్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ నస్పూరి సందీప్,సభ్యులు రఘు,రుకుం ప్రసాద్, ప్రేమ్,జాబిల్లి రాము,బాపన్న,మహేందర్,వేణు,తదితరులు పాల్గొన్నారు.



రాఖీ పండుగ సందర్భంగా ఎల్బీనగర్లో అన్న,తమ్ముళ్లకు రాఖీలు కడుతున్న చెల్లెళ్లు.

## హత్యాచార నిందితుల్ని బహిరంగంగా ఉరి తీయాలి..



**నమస్తే హైదరాబాద్ :** పచ్చిమ బెంగాల్ కోల్ కతా లో మెడికల్ విద్యార్థి పై లైంగిక దాడికి పాల్పడి, హత్య చేసిన హంతకులను బహిరంగంగా ఉరి తీయాలనీ రత్న సాన్వి వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు సత్యరాజ్ ఉపారపు అన్నారు.ఈ సందర్భంగా ఘటనను ఖండిస్తూ లింగాపూర్ గ్రామంలో గ్రామ యువకులతో కలిసి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఉపారపు సత్యరాజ్ మాట్లాడుతూ ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా నిందితుల్ని వెంటనే ఉరి తీయాలనీ అన్నారు.అనంతరం మృతురాలు మౌమిత పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు కార్యక్రమంలో గ్రామ పెద్దలు శ్రీ రంగ్,యువకులు సుభాష్ గణేష్, రాహుల్, శివరాజ్,రుపెష్,బాలు, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## ఏపీ వ్యక్తి తెలంగాణ ఎన్ఎస్యూఐ అధ్యక్షుడా?

**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, ఆగస్టు 19 కాంగ్రెస్ విద్యార్థి విభాగం ఎన్ఎస్యూఐ రాష్ట్ర అధ్యక్షుడిగా ఆంధ్రాప్రాంతానికి చెందిన వ్యక్తిని నియమించడం కాంగ్రెస్లో నిప్పురాజేసింది. ఆంధ్రా వలసవాదులు వద్దు.. తెలంగాణ విద్యార్థులు ముద్దు.. మా పదవులు మాకే కావాలి అంటూ కాంగ్రెస్ శ్రేణులు అధిష్ఠానం నిర్ణయాన్ని ధిక్కరించాయి. రాష్ట్ర ఎన్ఎస్యూఐ అధ్యక్షుడిగా ఈ నెల 13న ఏపీకి చెందిన యడవల్లి వెంకటస్వామిని ఏఐసీసీ నియమించింది.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9347445050,RNI APTEL/2012/45237..